ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 08.05.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై దర్యాప్తు చేయిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు చెప్పిన కాంగ్రెస్ తర్వాత ఆ అంశాన్ని తొక్కిపట్టిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆరోపించారు.
2. రాష్ట్రంలో రైతుభరోసా నిధుల పంపిణీపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఈనెల 13న పోలింగ్ తర్వాతనే నిధులు అందజేయాలని ఆదేశించింది.
3. రాష్ట్రంలో నిన్న కురిసిన భారీ వర్షాల వల్ల 12 మంది మరణించారు.
4. రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

<u>ప్రధానమంత్రి - వరంగల్</u>

ప్రపంచ వ్యాప్తంగా అస్థిరత, అశాంతి, విపత్తులు నెలకొన్న తరుణంలో పరిపాలనా పగ్గాలు సమర్థులైన వారి చేతికి వెళ్లవలసి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. పదేళ్ల క్రితం వరకు సాగిన కాంగ్రెస్ పాలనలో బాంబు దాడులు, విధ్వంసాలు, అవినీతి దేశాన్ని కల్లోల పరిచాయని ఆయన ఆరోపించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని లోక్ సభ స్థానాల బిజెపి అభ్యర్థులకు మద్దతుగా వరంగల్ లో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి వరంగల్ కాకతీయ సామ్రాజ్య వైభవానికి ప్రతీక అని కొనియాడారు. సరిగ్గా 40 ఏళ్ల క్రితం బిజెపి గెలుచుకున్న రెండు లోక్ సభ స్థానాల్లో హన్మకొండ ఒకటని, నాటి నుంచి నేటి వరకు వరంగల్ ప్రజలు బిజెపికి అండగా ఉంటున్నారని తెలిపారు. పిటిసి, వరంగల్

**రైతు భరోసా**

రాష్ట్రంలో రైతు భరోసా నిధుల పంపిణీపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించింది. ఈనెల 13న పోలింగ్ ముగిసిన తర్వాతే నిధులు అందజేయాలని నిన్న ఆదేశించింది. 2023 రబీ సీజన్ కు సంబంధించిన బకాయిలను ఈనెల 9వ తేది కల్లా అందజేస్తామని పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుందని ఈసి పేర్కొంది.

డెస్క్

**వర్షాలు:**

గత రెండు రోజులు గా రాష్ట్రంలో పలు చోట్ల కురిసిన భారీ వర్షాలు , సంబంధిత ఘటనల్లో 12 మంది మరణించారు. హైదరాబాద్ జిల్లాలో నిన్న రాత్రి వర్షాలకు బేగంపేట నాలా లోకి రెండు మృత దేహాలు కొట్టుకు వచ్చాయి. బేగంపేట ఓల్డ్ కస్టమ్స్ బస్తీనీ ఆనుకుని ప్రవహిస్తున్న కూకట్ పల్లి నాలాలో ఈ మృతదేహాలు కొట్టుకుని వచ్చాయి. మృతి చెందిన వారి వయస్సు 40-45 ఏళ్ళుగా ఉందని బేగంపేట్ SI జయా చందర్ వివరించారు. కాగా, గత సాయంత్రం భారీ వర్షాలకు మేడ్చల్ మల్కాజిగిరి లోని బాచుపల్లిలో రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలి ఏడుగురు మరణించారు. స్థానిక పోలీసులు అందించిన సమాచారం మేరకు, నిర్మాణంలో ఉన్న భవనంలో సెంట్రింగ్ పని కార్మికుల షె డ్డుపై గోడ కూలి పడటంతో ఈ ఘటన జరిగింది. శిథిలాల నుంచి ఏడు మృతదేహాలను వెలికితీయటంతో, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులు ఒడిశా , ఛత్తీస్‌గఢ్ వాసులుగా గుర్తించారు. ఈ ఘటనలో మరో నలుగురు గాయపడ్డారు.

**ప్రధాని-కరీంనగర్**

అంతకుముందు కరీంనగర్ బహిరంగసభలో మాట్లాడుతూ... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం గత పదేళ్లలో సాధించిన విజయాల ఘనత ప్రజలకే చెందుతుందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రజలు ఓటు ద్వారా ఇచ్చిన తీర్పుతోనే రక్షణ శాఖకు సంబంధించి ఆయుధాలు

దిగుమతి స్థాయి నుంచి ఎగుమతి స్థాయికి చేరగలిగామని , కశ్మీర్ కు సంబంధించిన 370 ఆర్టికల్ ను రద్దు చేయగలిగామని చెప్పారు. కరీంగనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తరపున ఈ ఉదయం వేములవాడలో జరిగిన జనసభ సభలో ప్రధాన మంత్రి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు నాణేనికి బొమ్మా బొరుసు వంటివని, 'అవి కుటుంబం ద్వారా , కుటుంబం కోసం , కుటుంబం యొక్క 'అనేలా పనిచేస్తున్నాయని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతిపై విచారణ జరిపిస్తామన్న కాంగ్రెస్ పార్టీ , అధికారానికి వచ్చిన తరువాత ఆ అంశాన్ని తొక్కిపట్టిందని నరేంద్రమోదీ ఆరోపించారు. ఎన్డీయే మూడో దఫా అధికారానికి రాగానే రాజ్యాంగ ఉత్సవాలు ఘనంగా నిర్వహి స్తామన్నారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి వేములవాడ చేరుకున్న ప్రధానమంత్రి వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా చేస్తున్న ప్రచారంలో భాగంగా ఈ మధ్యాహ్నం వరంగల్ లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

పీటీసీ...రాజన్న సరిసిల్ల/ఎంఎస్ఎల్

**<u>వరంగల్ వర్షాలు</u>**

వరంగల్ జిల్లాలో గత రాత్రి భారీవర్షం కురిసి 22 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మామిడి, బొప్పాయి తోటలకు నష్టం వాటిల్లింది. జిల్లాలోని అనేక చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దయింది. ఈదురు గాలులకు వర్ధన్నపేట మండలం కట్ర్యాల శివారులో చెట్టుకొమ్మ విరిగిపడి ట్రాక్టర్ నడుపుతున్న యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు గాయపడ్డాడు. వరంగల్-ఖమ్మం జాతీయ రహదారి పై భారీ వృక్షం విరిగిపడడంతో చాలాసేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి.

పీటీసీ...వరంగల్

**నాగర్‌కర్నూల్ ప్రొఫైల్:**

నాగర్‌కర్నూల్ SC లోక్ సభ నియోజకవర్గంలో పోటీలో ఉన్న 19మంది అభ్యర్థులు విజయం కోసం పోటాపోటీగా కృషి చేస్తూండటంతో ప్రచారం జోరందుకుంది. ప్రధానపార్టీల అభ్యర్థుల తరఫున అగ్రా నాయకులు ప్రచారం చేయటంతో నాగర్ కర్నూల్ ఎన్నిక ప్రాధాన్యత సంతరించుకుందని మా విలేకరి తిప్పర్తి వియయ చెబుతున్నారు:

**VOICECAST:** నాగర్ కర్నూల్ SC నియోజక వర్గంలో 17 లక్ష 88 వేల మంది పైగా ఓటర్లు స్థానిక రాజకీయ పరిస్థితులను ప్రభావితం చేయనున్నారు. ఇందులో 40 ఏళ్ళలోపు వారు , కొత్త ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో వారిని ఆకట్టుకునేందుకు అభ్యర్థులు పలు వ్యూహాత్మకంగా ప్రచారం చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఉన్న రైల్వేలైను సమస్య ఎన్నికల సందర్భంగా మరో సారి చర్చకు వచ్చింది. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా , పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయటం , అలంపూర్, వనపర్తి, గద్వాల రైల్వే స్టేషన్ల ఆధునీకరణ , అటవీ ఉత్పత్తులు- వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు లాంటి అంశాలు అభ్యర్థుల ప్రచార హామీలో చోటు చేసుకుంటున్నాయి. ప్రధానపార్టీలలో కాంగ్రెస్ నుంచీ మాజీ MP, డాక్టర్ మల్లురవి, BRS నుంచీ మాజీ IPS అధికారి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీజేపీ అభ్యర్థిగా పోతుగంటి భరత్ ప్రచారం ముమ్మరం చేశారు. అలాగే బీఎస్పీ , ఇండియా ప్రజాబంధు లాంటి పలు ఇతర పార్టీల భ్యర్థులు బరిలో ఉండగా , యూట్యూబర్లుగా పరిచితులైన బర్రెలక్క సహా 8 మంది స్వతంత్రులూ పోటీలో ఉన్నారు.

BRS తరఫున పార్టీ అధినేత K చంద్రశేఖర్ రావు రోడ్‌షో నిర్వహించగా , ఈ రోజు తారకరామారావు కల్వకుర్తిలో సభ నిర్వహిస్తున్నారు. తనను ఎన్నుకుంటే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఆ పార్టీ అభ్యర్థి RS ప్రవీణ్ కుమార్ చెబుతున్నారు.

(SoundByte-Praveen Kumaar)

ఇక BJP అభ్యర్థి భరత్ కు మద్దతుగా కేంద్ర మంత్రి మురుగన్ , గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , తమిళనాడు పార్టీ అధ్యక్షులు అన్నామలై ప్రచారం చేశారు. దీంతో తన గెలుపుపై భారత్ ధీమాగా ఉన్నారు.

(SoundByte-భారత్)

కాంగ్రెస్ తరపున ఎర్రవెల్లిలో AICC నాయకులు రాహుల్ గాంధీ, బిజినేపల్లి, కొత్తకోటలో పీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తనకు కలిసి వస్తాయని మల్లు రవి భావిస్తున్నారు.

(SoundByte-మల్లు రవి)

ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయావకాశాల కోసం మంత్రులు , మాజీ మంత్రులు జాతీయ స్థాయి నాయకులు కృషి చేస్తూండటంతో నాగర్ కర్నూల్ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది.

----PTC నాగర్ కర్నూలు

**<u>ప్రచారం అమిత్ షా</u>**

లోక్ సభ ఎన్నికలకు పోలింగ్ రోజు సమీపిస్తుండడంతో రాష్ట్రంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. బిజెపి అగ్రనాయకులు రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. అందులో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ రాత్రికి హైదరాబాద్ వస్తారు. రేపు భువనగిరి లోక్ సభ నియోజకవర్గం పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తరపున ఉన్నికల ప్రచార బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ రేపు వరంగల్ తో పాటు జహీరాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని బాన్సువాడలో ఎన్నికల ప్రచారసభలో ప్రసంగిస్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖరరావు ఈరోజు నర్సాపూర్, పటాన్ చెరులలో రోడ్ షో లు నిర్వహిస్తారు.

డెస్క్

**<u>చిన్నారెడ్డి</u>**

నాగర్ కర్నూల్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి తరుపున రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండలంలో ఈరోజు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను తప్పక అమలు చేస్తుందని ఆయన హామీ భరోసా కల్పించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**వర్షాలు**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం రాయిలాపూర్ శివారులో గల ఫామ్ హౌస్ లో పౌల్ట్రీ ఫార్మ్ ప్రహరీ గోడ పనులు నడుస్తున్న సమయంలో ఈదురుగాలుల వల్ల గోడ కూలి ఇద్దరు కార్మికులు మరనించారు. వరంగల్ లో కూడా వర్షాల కారణంగా జరిగిన ఘటనల్లో ఒకరు మరణించారని నివేదికలు అందాయి. కాగా , రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడ కూలి ఏడుగురు మరణించటంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందించాలని , తప్పిదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా , రేణుక ఎల్లమ్మ కాలనీలో గోడకూలీ కార్మికులు మరణించటంపై BRS తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.

------MSL & PTCs-Medchal, Medak, Warangal

**నల్గొండ వర్షం**

నల్గొండ జిల్లాలో నిన్న రాత్రి వీచిన ఈదురుగాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. జిల్లాలో అత్యధికంగా కనగల్ లో 67.8 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదైంది.

పిటిసి, నల్గొండ

**Add వర్షాలు:**

బాచుపల్లి గోడ కూలిన ఘటనలో కార్మికులు మృతి చెందడంపై కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ఆయన సానుభూతి వ్యక్తం చేశారు. మరో రెండ్రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

---MSL